# ప్రజాప్రశ్న

తెలుగు దినపత్రిక

తిరుపతి నెల్లూరు

సోమవారం 6 నవంబర్ 2023 పేజీలు : 6






## 2024లో గెలుపే లక్ష్యం : మాజీ మంత్రి నారాయణ

- నెల్లూరు గోమతినగర్ నారాయణ క్యాంపు కార్యాలయంలో టీడీపీ శ్రేణుల కీలక సమావేశం
- 28 డివిజన్ల టీడీపీ ముఖ్య నేతలకు దిశానిర్దేశం చేసిన మాజీ మంత్రి పొంగూరు నారాయణ



వివరాలు 4 లో



## రైతులు ధైర్యంగా ఉండండి

# అన్ని విధాలా అండగా ఉంటాం

2

- డిజాస్టర్ మేనేజ్‌మెంట్ విధివిధానాల మేరకే ఎక్కడైనా కరవు మండలాలు ప్రకటిస్తారు
- ఎల్లో మీడియా రాతలు..టీడీపీ కూతలకు కరవు ప్రకటిస్తారా?
- కనీస అవగాహన లేకుండా టీడీపీ లేఖలు...పచ్చ పత్రికల పిచ్చి రాతలు
- కరవు రాకముందు నుంచే కరవంటూ గగ్గోలు పెట్టిన రామోజీ
- ప్రభుత్వంపై బురద చల్లేలా ఎల్లో మీడియా కథనాలు
- రైతులను రెచ్చగొట్టాలనేదే టీడీపీ పన్నాగం.
- రైతులకు ఏం ఒరగబెట్టారో చెప్పి యాత్రలు చేయండి
- రైతులకు లెక్కలేనన్ని హామీలిచ్చి పంగనామాలు పెట్టింది మీరు కాదా?
- రామోజీ.బాబు హయాంలో కరవు మండలాలు కనిపించలేదా?
- బాబు హయాంలో రైతులకు బీమా ఇచ్చారా? రుణమాఫీ చేశారా?
- సీఎం రైతుల పక్షపాతి, రైతులకు మేలు చేస్తున్న ప్రభుత్వం ఇది
- పచ్చ రాతలు చూసి రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు
- 7వ తేదీ పుట్టపర్తిలో రెండో విడత రైతు భరోసా విడుదల చేయనున్న సీఎం జగన్
- రైతులను ఆదుకోవటానికి ప్రభుత్వం సిద్ధం
- మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి

# జగన్ పాలన... ప్రజలకు శాపం

## మాజీ ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్



- వైకాపా పాలనలో రాష్ట్రం రావణ కాష్టం లా తయారైంది
- దాడులు, దౌర్జన్యాలు తప్ప అభివృద్ధి ఎక్కడ శూన్యం : పాశం
- వైకాపాను తరిమి.. తరిమి కొడదాం....
- ఎన్నికల్లో పసుపు జెండాను ఘనంగా ఎగరేద్దాం

**గూడూరు ప్రతినిధి ( ప్రశ్న న్యూస్) :**

రాష్ట్రంలో జగన్ మోహన్ రెడ్డి అసమర్థ పాలన ప్రజలకు, దళితులకుశాపంగా పరిణమించిందని ప్రజలపై దళితులపై దాడులకు దౌర్జన్యాలకు దిగుతున్నారని సైకో ప్రభుత్వాన్ని కూకటి వేళ్లతో పేకలించి ఎన్నికల్లో తరిమికొట్టాలని ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ ప్రజలకు పిలుపునిచ్చారు. ప్రభుత్వం అధికార అహంకారంతో దళితులపై దాడులు చేస్తుంది, ఈ ప్రభుత్వానికి సామాజిక బస్సు యాత్ర చేసే నైతిక హక్కు లేదని మాజీ శాసన సభ్సభ్యులు పాశం సునీల్ కుమార్ అన్నారు.మాట్లాడుతూఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందంటే అది కేవలం ఎక్కువ శాతం దళితుల ఓట్లతోనే...అధికారంలోకి వచ్చిన దళితులపై దాడులు విపరీతంగా పెరిగిపోయాయి.

(మిగతా 3వ పేజీలో..




బటన్ నొక్కుడు.. భజన కొట్టుడు..

# సీఎం మనకెందుకు!

- ఆ మూడు పార్టీలు బీజేపీ తొత్తులే
- మోడీకి సాగిలపడితే అభివృద్ధి అధోగతే
- ప్రజారక్షణ భేరిలో ఎంఏ గఫూర్ వ్యాఖ్యలు
- శ్రీకాళహస్తిలో కదం తొక్కిన ఎరుపు గర్జన
- ఆకట్టుకున్న కళా ప్రదర్శనలు

**శ్రీకాళహస్తి ప్రజాప్రశ్న :** మోడీకి సాగిలబ డితే రాష్ట్రాభివృ ద్ధి సాధ్యపడదనీ..తిరగబడి, ఉద్యమి స్తేనే రాష్ట్ర హక్కులను కాపాడుకోగలమంటూ వైసీ పీ, టీడీపీ, జనసేనలకు మాజీ ఎమ్మెల్యే, సీపీఎం కేంద్ర కమిటీ సభ్యులు ఎంఏ గఫూర్ చురకలంటిం చారు. రాష్ట్రాభివృద్ధికి మోకాలడ్డుతున్న బీజేపీకి ఆ మూడు పార్టీలు తొత్తులేననీ, ప్రజా సమస్యలను గాలికొదిలి కుర్చీలాట్లాడుతున్నా యంటూ ధ్వజమెత్తా_రు. సీపీఎం ఆధ్వర్యాన తలపెట్టిన ఆ మూడు పార్టీలు తొత్తులేననీ, ప్రజా సమస్యలను గాలికొదిలి కుర్చీలాటాడుతున్నాయంటూ ధ్వజమెత్తారు. సీపీఎం ఆధ్వర్యాన తలపెట్టిన ప్రజారక్షణ భేరి బస్సు యాత్ర శ్రీకాళహస్తిలో ఆదివారం ఉత్తేజంగా జరిగింది. పీఆ ర్ అతిథిగృహం నుంచి ప్రారంభమైన ఈ యాత్ర పట్టణ ప్రధాన వీధులగుండా

మిగతా 2 లో.......

ప్రజాప్రశ్న
సోమవారం 6 నవంబర్ 2023

# రైతులు ధైర్యంగా ఉండండి అన్ని విధాలా అండగా ఉంటాం

**నెల్లూరు ప్రతినిధి (ప్రశ్న న్యూస్) :** కేంద్ర డిజాస్టర్ మేనేజ్‌మెంట్ నిబంధనల ప్రకారమే కరవు మండలాల ప్రకటననీటి పారుదల శాఖ ఇచ్చే వివరాల ప్రకారం రబీలో 2023 ప్రత్యామ్నాయ ప్రణాళిక తయారు చేశాం. ఎలాంటి చర్యలు తీసుకోవాలో ప్రభుత్వం దృష్టి పెట్టడం జరిగిందని వ్యవసాయ శాఖ మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి అన్నారు. కరవు మండలాలను ప్రకటన విధానమే సరిగ్గా లేదని విమర్శలు చేస్తున్నారు. కరవు విధివిధానాలపై కేంద్ర ప్రభుత్వం సూచించిన డిజాస్టర్ మేనేజ్‌మెంట్ నిబంధనల ప్రకారమే ప్రకటించటం జరుగుతుంది. గతంలో సాధారణ వర్షపాతం ఎంత ఉండాలి? ఎంత తక్కువ ఉందో కూడా లెక్కలోకి తీసుకుంటారు. భూమిలో తేమ శాతం ఎంత ఉందో పరిగణలోకి తీసుకుంటారు. పంట విస్తీర్ణం ఎంత ఉండేది. ఎంత తగ్గిందో పరిగణలోకి తీసుకుని డిజాస్టర్ మేనేజ్‌మెంట్, జిల్లా కలెక్టర్ లు ఇచ్చిన నివేదికల ప్రకారం ప్రభుత్వ నియమ నిబంధనల ప్రకారం 103 కరవు మండలాలను ప్రకటించటం జరిగింది. చంద్రబాబు హయాంలో కరవు విలయతాండవం. అప్పుడు రైతులకు ఏమి మేలు చేశారో చెప్పి యాత్రలు చేయండి.కరవు మండలాలపై టీడీపీ రాజకీయం చేస్తోంది. చంద్రబాబు సీఎంగా ఉన్న 14 ఏళ్లు కరవు విలయతాండవం ఆడింది. కాబట్టి.. ఏదో ఒక విధంగా జగన్ గారి పరిపాలనలో సాధారణ వర్షపాతం కన్నా తక్కువ వర్షపాతం వచ్చింది. అయినా రైతాంగానికి ప్రభుత్వం సాయం చేస్తున్నా ఏదో విధంగా బురద చల్లాలని టీడీపీ ప్రయత్నిస్తోంది. తద్వారా రైతులను ప్రభుత్వంపై రెచ్చగొట్టాలని దుర్మార్గమైన ఆలోచనకు టీడీపీ పూనుకుంది. దానికి పచ్చ పత్రికలు వంతపాడటం దురదృష్టకరం. రైతులకు మేలు చేయాలని ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలు, విధానాలు మేనిఫెస్టోలో చెప్పిన దానికన్నా ఇంకా మిన్నగా అమలు చేస్తున్నాం. ప్రభుత్వంపై బురద చల్లటానికి తెలుగు రైతుల స్టీరింగ్ కమిటీ పేరుతో పంట పొలాలు పరిశీలిస్తారట. చంద్రబాబు అధికారంలో ఉన్నప్పుడు ఆరోజు వ్యవసాయ శాఖ మంత్రులుగా పత్తిపాటి పుల్లారావు, సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి రైతులకు ఏం ఒరగబెట్టారో చెప్పి పర్యటిస్తే బావుంటుంది. రైతులకు హామీలు ఇచ్చి ఓట్లు దండుకుని మోసం చేసిన వారు ఏ ముఖం పెట్టుకుని రైతులను పరామర్శిస్తామనటం ఏమిటి? రైతు రథాల పేరుతో దండుకోవటం, నీరు-చెట్టు పేరుతో దోచుకున్నారు. దళారులను, వ్యాపారస్తులను పెట్టి రైతులకు గిట్టుబాటు ధర లేకుండా నడ్డి విరిచారు. మీ విధానాలతో రైతులు నష్టపోయారు. మీ చేష్టలతో, ప్రవర్తనతో నష్టపోయారు.

-వ్యవసాయంపై లోకేశ్ నాయుడు లేఖలా?

ఖరీఫ్‌లో, రబీలో ఏ పంటలు వేస్తారు. ఏ కాలువ కింద ఆయకట్టు సాగు అవుతుందో తెలియని వ్యక్తి లోకేశ్ కూడా వ్యవసాయంపై లేఖలు రాస్తారు. అసలు వ్యవసాయం, రైతుల సమస్యలపై లోకేశ్‌కు అవగాహన ఉందా? చర్చించగలవా? ఎన్నికలు వస్తున్నాయని రైతులను రెచ్చగొట్టాలని ఓట్లు దండుకోవాలని దుర్మార్గమైన ఆలోచనతో లోకేశ్ నాయుడు, అచ్చెన్నాయుడు లేఖలు రాశారు.

ంవ్యవసాయం దండగ అన్నది చంద్రబాబు

గతంలో చంద్రబాబు హయాంలో వ్యవసాయం శుద్ధ దండగ అని ఆ రంగాన్నే నిర్వీర్యం చేశారు. ఈ ప్రభుత్వంలో రైతులకు జగన్ మోహన్ రెడ్డి ఇచ్చిన ప్రతి హామీని నిలబెట్టుకున్నారు. రామోజీ రావు ఒక వార్త రాశాడు. గుంటూరులో కరవు మండలాలను తగ్గించి ప్రకటన చేశారని విలేకరి ప్రశ్నించారు. ప్రభుత్వం అన్ని పరిగణలోకి తీసుకుని చేయటం జరిగిందని వివరించా. డిజాస్టర్ మేనేజ్‌మెంట్ శాఖ విధివిధానాల ప్రకారం కరవు మండలాల ప్రకటన ఉంటుందని తెలియజేశా. అన్ని విధివిధానాలు పరిశీలించి కరవు మండలాల ప్రకటన పారదర్శకంగా చేయటం జరుగుతుంది. కనీస అవగాహన లేకుండా ఈనాడులో వార్త రాయటం జరిగింది. ప్రకృతి వైపరీత్యాల విషయంలో వ్యవసాయ శాఖ జోక్యం చేసుకోదు.

-పుట్టపర్తిలో రెండో విడత రైతు భరోసా విడుదల చేయనున్న సీఎం

.ఖరీఫ్‌కు సంబంధించి జూన్ నుంచి సెప్టెంబర్ వరకు లెక్కించిన తరువాత సెప్టెంబర్‌లో కరవు మండలాలు ప్రకటిస్తాం. సెప్టెంబర్ నెలాఖరు వరకు కరవుకు సంబంధించిన వివరాలన్నీ అక్టోబర్ 31 నాటికి కరవు మండలాలుగా ప్రకటించటం జరిగింది. రబీకి సంబంధించి అక్టోబర్ నుంచి మార్చి వరకు సీజన్ ఉంటుంది. మార్చి నెలాఖరు వరకు వచ్చిన వివరాలతో మార్చి నెలాఖరుతో కరవు మండలాలుగా ప్రకటించాలని ఆలోచన చేస్తున్నాం. వీటన్నింటితో పాటు రైతులకు అన్ని విధాలుగా సీఎం జగన్ మోహన్ రెడ్డి అండగా నిలిచారు. ఇప్పటికే మొదటి విడత రైతు భరోసా వేశాం. రెండో విడత రైతు భరోసా ఎల్లుండి (7.11.23) పుట్టపర్తి జిల్లాలో సీఎం జగన్ బటన్ నొక్కి రైతుల ఖాతాల్లో జమ చేస్తారు.

-కరవు రావాలని జులై నుంచే ఈనాడులో రామోజీరావు రాతలు

ఈసారి వర్షపాతం లేదని. ఎప్పుడు కరవు మండలాలు ప్రకటిస్తారో కూడా తెలియకుండా. చంద్రబాబు నాయుడు పత్రికలు రాష్ట్రంలో కరవు రావాలని జులై నుంచే మొదలుపెట్టారు. తెలుగుదేశం కరపత్రికగా మారిందని రైతులే అంటున్నారు. రైతులకు అండగా నిలబడటానికి ప్రభుత్వం చర్యలు చేపడుతోంది. రైతులను రెచ్చగొట్టేలా ఈనాడు రాతలు రాస్తున్నారు. ఇప్పుడు మొసలి కన్నీరు కార్చే రామోజీ.. చంద్రబాబు హయాంలో ఏనాడైనా కరవు మండలాల ప్రకటించి రైతులకు సాయం చేశారా? నష్టపోయిన రైతులకు బీమా ఇచ్చారా? రుణమాఫీ చేశారా? కానీ ఇప్పుడు జగన్ గారి ప్రభుత్వంలో రైతులకు సాయం అందుతోంది. నోటిఫైడ్ పంటలు నష్టపోయిన రైతులకు ఉచిత పంటల బీమా అందజేస్తున్నాం. సబ్సిడీపై విత్తనాలు ఇస్తున్నాం. రుణాలు రీషెడ్యూల్ చేస్తున్నామని మంత్రి కాకాణి వివరించారు. పిచ్చి, పచ్చ రాతలు చూసి రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. అన్ని విధాలుగా రైతులను ఆదుకోవటానికి ప్రభుత్వం సిద్ధంగా ఉంది. పనిచేస్తుందని కాకాణి స్పష్టం చేశారు.

-వర్షాభావ పరిస్థితుల్లో.. రైతులు ప్రత్యామ్నాయ పంటల ప్రణాళిక రూపొందించాం

రాష్ట్రంలోని వర్షాభావ పరిస్థితులపై వ్యవసాయ రంగ నిపుణులతో, వాతావరణ శాఖ అధికారులతో సంప్రదించి కార్యాచరణపై చర్చించాం. రైతులకు అవసరమైన సూచనలు, సలహాలను ఆ రంగాల నిపుణులు ఇచ్చారు. దీంతో పాటు ప్రత్యామ్నాయ పంటల ప్రణాళిక ప్రకటించటం జరిగింది. సాగునీటి సలహా మండళ్ల సమావేశంలో వర్షాభావ పరిస్థితులపై రైతులు ఎలాంటి పంటలు సాగు చేయాలో కార్యాచరణ ప్రణాళిక రూపొందించాం. రైతులకు సంపూర్ణ అవగాహన కల్పించటంతో పాటు, శాస్త్రవేత్తల బృందం, జలవనరుల బృందం వెళ్లి పంటలు ఎలా కాపాడటానికి ఎలాంటి చర్యలు తీసుకోవాలో సూచనలు, సలహాలు అందజేయటం జరిగిందని ఆయన తెలిపారు.

-1.13 లక్షల రైతులకు 80% సబ్సిడీతో 29 వేల క్వింటాళ్ల విత్తనాలు అందజేత

ఖరీఫ్‌లో సాధారణ వర్షపాతం 574.7 మి.మీ ఉంటే.. ఈసారి 487.2 మి.మీ దాదాపుగా 15% తక్కువగా నమోదు అయింది. దీనివల్ల సాగు విస్తీర్ణం కొంతమేర తగ్గింది. వర్షాభావ పరిస్థితుల్లో నీరు రాదేమో అనుకుని పంట వేసుకోలేదు. ప్రత్యామ్నాయ పంటలుగా ఉలవలు, అలసంద, మినుము, పెసర, కంది, రాగి, కొర్ర, జొన్న, మొన్నజొన్న, పొద్దుతిరుగుడు, తక్కువ పంట కాలం ఉండే వరి రకాలు ప్రోత్సహించాలని 1.13 లక్షల రైతులకు 80% సబ్సిడీతో రూ.26 కోట్ల విలువైన 29వేల క్వింటాళ్ల విత్తనాలు సరఫరా చేశాం.

-నష్టపోయిన రైతులకు ఉచిత పంటల బీమా వర్తింపజేస్తాం

ముందస్తు రబీకి రైతులు వెళ్తారని శనగ పంటలకు సబ్సిడీని 25% నుంచి 40% పెంచి ఇవ్వటం జరిగింది. 89 వేల మంది రైతులకు రూ.40.45 కోట్ల విలువ చేసే శనగ విత్తనాలు అందజేయటం జరిగింది. నీరందక నష్టపోయిన రైతులందరికీ ఉచిత పంటల బీమా పథకం వర్తింపజేస్తాం. నోటిఫైడ్ పంటలకు రైతులు కట్టాల్సిన ప్రీమియం కూడా రాష్ట్ర ప్రభుత్వమే భరించి వైఎస్ఆర్ ఉచిత పంటల బీమా పథకం క్రింద సాయం అందజేస్తాం. ఈ-క్రాప్ అయిన నోటిఫైడ్ పంటకు ఏ రైతు ఇబ్బందులు పడాల్సిన అవసరం లేదు. ఎంత పంట దిగుబడి వస్తుందో అంతకు సరిపడా పంట నష్టపరిహారాన్ని ప్రభుత్వం అందజేయటం జరుగుతుంది. డిజాస్టర్ మేనేజ్‌మెంట్ నిబంధనల మేరకు 103 మండలాలను కరవు మండలాలుగా ప్రకటించటం జరిగింది. కరవు మండలాలుగా ప్రకటించిన ప్రాంతాల్లో ఇన్‌పుట్ సబ్సిడీ, ఎన్‌ఆర్‌ఈజీఎస్ పథకం క్రింద 100-150 రోజులకు పెంచటం, లోన్ల రీషెడ్యూల్ చేయటం వంటి చర్యలు తీసుకోవటం జరుగుతుంది.

రబీకి ప్రత్యామ్నాయ ప్రణాళిక సిద్ధం

రబీ కింద యాక్షన్ ప్లాన్ సిద్ధం చేశాం. రబీలోనూ తక్కువ వర్షపాతం నమోదు అవ్వటంతో పంటలు ఆలస్యంగా సాగు చేసే అవకాశం ఉంది. రైతాంగాన్ని 4 మాసాల్లో పూర్తయ్యే వరి పంటలు వేసుకోమన్నాం. వరి నాటులు జనవరికి పూర్తి చేసుకుంటే మార్చి-ఏప్రిల్ నాటికి పంట చేతికి వచ్చే అవకాశం ఉంది. నార్లు పోసుకుని పంట వేయటం ఆలస్యం కాబట్టి నేరుగా విత్తు చేసుకోవమని చెప్పటం జరిగింది. కాలువ చివరి ప్రాంతాల్లో వరి కాకుండా ఇతర పంటలు వేసుకోమన్నాం. దీనికోసం రైతు భరోసా కేంద్రాల్లో అన్ని రకాల విత్తనాలు అందుబాటులో ఉంచటం జరుగుతుందని తెలిపారు.

## బటన్ నొక్కుడు..భజన కొట్టుడు..
## సీఎంమనకెందుకు!

**మొదటిపేజీ తరువాయి :**

సాగింది. ఈ సందర్భంగా డప్పు కళాకారులు, భజన కళాకారులు తమ ప్రదర్శనలతో యాత్రకు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆర్టీసీ బస్టాండ్ సర్కిల్లో నిర్వ హించిన బహిరంగ సభలో గఫూర్ మాట్లాడారు. చిలక జోష్యాన్ని ఉదహరిస్తూ ' బటన్ నొక్కుడు.. భజన కొట్టుడు' సీఎం మనకక్కర్లేదని జగన్ ఉద్దేశిం చి ఘాటుగా విమర్శించారు. జగన్ ప్రభుత్వం పూర్తిగా ప్రజా సమస్యలను గాలికొదిలేసిందని చెప్పారు. ఓ వైపు రాష్ట్రమంతటా కరువు రక్కసి కాటేసేందుకు కూచుకూర్చుంటే..జగన్ సర్కార్ మా త్రం చంద్రబాబు జైలు, కేసులను పట్టుకూర్చుందని ఎద్దేవా చేశారు. సీపీఎం బస్సు యాత్ర గత వారం రోజులుగా రాయలసీమ జిల్లాల్లో సాగుతోందనీ, ఏ జిల్లాలో చూసినా పంటల్లేవని ఆవేదన వ్యక్తం చేశారు. పనుల్లేక వ్యవసాయ కూలీలు పొరుగు రాష్ట్రాలకు వలసపోతున్నారంటూ వాపోయారు. చంద్రబాబుపై కేసులు గూర్చి తాము పట్టించుకోమనీ, ప్రజా సమస్యలను గాలికొదిలేస్తే మాత్రం ఊరుకోమని స్పష్టం చేశారు. చంద్రబాబు అధికారంలో ఉండగా బాహుబలి రాజధాని అక్కర్లేదని సీపీఎంగా సూచించామని తెలిపారు. ప్రాంతాల వారీగా అభివృద్ధి వికేంద్రీకరణ జరగాలని సూచిస్తే చంద్రబాబు పెడచెవిన పెట్టాడని అన్నారు. అందుకే ప్రజలు బాబును ఇంటికి పంపారంటూ గుర్తు చేశారు. అయితే ఒక్క ఛాన్స్, తండ్రి పాలన అంటూ అధికారంలోకి వచ్చిన జగన్ రాష్ట్రానికి ఒరగబెట్టిందేమీ లేదని విమర్శించారు. 25 ఎంపీలను ఇస్తే మోదీ గల్లా పట్టుకుని ప్రత్యేక హోదా తెస్తానన్న జగన్ ఆఖరుకు మోదీ కాళ్లముందు సాగిలబడ్డాడంటూ ఎద్దేవా చేశారు. కేసుల మాఫీ కోసమే జగన్ రాష్ట్ర భవిష్యత్తును కేంద్రం ఎదుట తాకట్టుపెట్టాడంటూ ఆరోపించారు. ప్రత్యేక హోదా వస్తే రాష్ట్రానికి పన్ను రాయితీ వెసులుబాటు కలిగి కొత్తగా పరిశ్రమలు, రాయలసీమకు ప్రత్యేక ఫ్యాకేజీ వచ్చేవన్నారు. అయితే జగన్ పాలనలో చిత్తూరు నుంచి శ్రీకాకుళం వరకు ఎక్కడైనా కొత్త పరిశ్రమలు వచ్చాయా? అంటూ ప్రశ్నించారు. పరిశ్రమలు రాక, ఉపాధి, ఉద్యోగావకాశాలు లేక ఎంఏ, బీఈడీలు చేసిన యువత చివరకు ఆటోలు నడుపుకోవాల్సిన దుస్థితి ఏర్పడిదంటూ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ దుస్థితికి కారణం కేంద్రం కాదా అంటూ ప్రశ్నించారు. ప్రశ్నించే స్థితిలో వైసీపీ, టీడీపీ, జనసేనలు ఉంటే రాష్ట్రానికి తలమానికమైన పోలవం, కడప ఉక్కు, రైల్వే జోన్, రాయలసీమ కు ప్రత్యేక ఫ్యాకేజీ సాధించుకునే వాళ్లమన్నారు. కేంద్రానికి భజన చేసే ప్రభుత్వాలున్నంతవరకు రాష్ట్రాభివృద్ధి అధోగతి పాలేనన్నారు. కేంద్ర నిధుల్లో ఏపీకి వాటా ఉన్నా తెచ్చుకోలేని దీన స్థితిలో జగన్ ప్రభుత్వం ఉందంటూ విమర్శించారు. పెరిగిన ధరలకు అనుకూలంగా వేతనాలు కూడా పెంచాలన్న సుప్రీం ఆదేశాలను గత 15 ఏళ్లుగా పాలక ప్రభుత్వాలు పక్కన పెట్టేశాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. 2019లో మోడీకి వ్యతిరేకంగా తొడలు చరిచిన చంద్రబాబు, రీల్ స్టార్ పవన్ కల్యాణ్ లు ఇప్పుడేమైపోయారని ప్రశ్నించారు. మన్నవరం, ఎస్ఎస్ కెనాల్ ప్రాజెక్టులు అటకక్కడంపై స్థానిక ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి పై సిపిఎం జిల్లా కార్యదర్శి వందవాసి నాగరాజు ఫైర్ అయ్యారు. ఆయనకు దోచుకోవడం..దాచుకోవడం తప్ప, ప్రజా సమస్యలు పట్టవని విమర్శించారు. బహిరంగ సభను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు ఉమామహేశ్వరరావు, భాస్కరయ్య, రమాదేవి, జిల్లా కార్యదర్శి కార్యదర్శి వర్గసభ్యులు అంగేరి పుల్లయ్య, జనార్ధన్, సుబ్రమణ్యం, జయచంద్ర, గంధం మణి, పెనగడం గురవయ్య, పద్మనాభయ్య, చెంగయ్య, రమేష్, రంగయ్య, బాలకృష్ణ, రమణయ్య, వేణు, సంక్రాంతి వెంకటయ్య, రాపూరు సుబ్రమణ్యం తదితరులు పాల్గొన్నారు.

## శ్రీకాళహస్తి రూరల్ సీఐ పై చర్యలు తీసుకోండి

**శ్రీకాళహస్తి రూరల్, ప్రజాప్రశ్న :** సీఐపై చర్యలు తీసుకోవాలని శ్రీకాళ హస్తి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ నాయకులు డిమాండ్ చేశారు. ఆదివారం శ్రీకాళహస్తి తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్రీకాళహస్తి రూరల్ సీఐ తెలుగుదేశం పార్టీ కార్యకర్తలపై ఎస్సీ ఎస్టీ కేసులు నమోదు చేస్తున్నారని. వెంటనేసీఐపై సరిలు తీసుకోవాలని కోరారు. లేనిపక్షంలో సీఐపై ప్రైవేట్ కేసులు వేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి తెలుగుదేశం పార్టీ నాయకులు. కార్యకర్తలు పాల్గొన్నారు.



ప్రజాప్రశ్న సోమవారం 6 నవంబర్ 2023

# నియంతృత్వంలోకి ఆంధ్రప్రదేశ్

▸ రాష్ట్ర కార్యదర్శులు, తెలుగుదేశం పార్టీ



**శ్రీకాళహస్తి ప్రజాప్రశ్న :** స్వతంత్ర భారతావనిలో అన్నపూర్ణ గా కీర్తింపబడుతూ అన్ని రంగాలలో సర్వతోముఖ అభివృద్ధి చెందుతున్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని అన్ని విధాలుగా భ్రష్టు పట్టించి, ఆటవిక చర్యలతో మనుషుల మాన ప్రాణాలకు రక్షణ లేకుండా చేస్తున్న వైయస్ జగన్మోహన్ రెడ్డి దుర్మార్గపు పాలనతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నియంతృత్వం లోకి జారుకుంటోందని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శులు గాలి చలపతి నాయుడు, డా.జి.దశరథాచారి, రెడ్డి వారి గురవారెడ్డిలు ఆరోపించారు. శ్రీకాళహస్తి మండలానికి చెందిన ఒక సీనియర్ కార్యకర్త పట్ల శ్రీకాళహస్తి గ్రామీణ సర్కిల్ ఇన్స్పెక్టర్ ప్రవర్తించిన దురుసుతనాన్ని తప్పు పడుతూ, సదరు విషయానికి సంబంధించిన వివరాలు తెలుసుకోవడానికి పైన పేర్కొన్న అధికారిని కలవడానికి వెళ్ళిన తెలుగుదేశం పార్టీ శ్రీకాళహస్తి నియోజకవర్గ ఇన్‌ఛార్జి బొజ్జల సుధీర్ రెడ్డితో పాటు మరో ఇరవై ఐదు మంది పైన తీవ్రమైన నాన్ బెయిలబుల్ కేసులు పెట్టడం ఆటవిక పాలనను తలపిస్తోందని ఆరోపించారు. బాధితుల పక్షాన నిలిచి గత నాలుగున్నర సంవత్సరాలుగా న్యాయం కోసం పోరాడుతున్న బొజ్జల సుధీర్ రెడ్డిని రాజకీయంగా అణగదొక్కడానికి చేస్తున్న ప్రయత్నాలలో క్రియాశీలక పాత్రను పోషిస్తున్న కొందరు పోలీసు అధికారులు భవిష్యత్తులో తగిన మూల్యం చెల్లించుకోవాల్సి ఉంటుందని హెచ్చరించారు. పన్నుల రూపంలో ప్రజలు చెల్లించే ఆదాయం నుండి జీతాలు తీసుకునే పోలీసులు మరియు ఇతర ప్రభుత్వోద్యోగులందరూ ప్రజలకు బాధ్యులుగా, ప్రజా సేవకులుగా ఉండవలసిందిపోయి జగన్మోహన్ రెడ్డి మెప్పు పొందడానికి ఐపిసి మరియు సిఆర్పిసిలను పక్కన పెట్టి వైసిపి సెక్షన్లను అమలు చేస్తూ ప్రజావ్యతిరేకులుగా కీర్తి గడిస్తున్నారని ఆరోపించారు. పోలీసులకు, ప్రజలకు మధ్య ఒక సహృద్భావ వాతావరణం ఉండాలనే ఆలోచనతో గత ప్రభుత్వాలు అంచెలంచెలుగా ఎన్నో సంస్కరణలు తీసుకొచ్చి, పోలీసులను ప్రజలతో కలిపి ఉంచడానికి చేసిన ప్రయత్నాలను జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం నిర్వీర్యం చేసి, తన యొక్క కక్ష పూరిత రాజకీయాలకు పోలీసులను వాడుకుంటూ ప్రజలలో పోలీసు శాఖ పై నమ్మకం సన్నగిల్లేలా చేశారని ఆరోపించారు. కొందరు పోలీసులు చట్టాన్ని తమ చేతుల్లోకి తీసుకొని తెలుగుదేశం పార్టీ కార్యకర్తల పైన, ప్రజా సంఘాలకు చెందిన కార్యకర్తల పైన దాడులు చేసి, వారిని భౌతికంగా హింసించినప్పుడు పోలీసు అధికారుల సంఘం ఎందుకు స్పందించలేదని ప్రశ్నించారు. యస్సీ మరియు యస్టీ వర్గాలకు చెందిన తెలుగుదేశం పార్టీ కార్యకర్తల పైన అక్రమ కేసులు బనాయించి, నడి బజారులో వారిపై చేయి చేసుకున్న పోలీసుల తీరును పోలీసు అధికారుల సంఘం ఏ విధంగా చూస్తుందో స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు. చట్టం ముందు అందరూ సమానులే అనే ప్రాథమిక సూత్రాన్ని పోలీసులు విస్మరించడం అత్యంత బాధ్యతా రాహిత్యం అని ఆరోపించారు.





## మద్యం మత్తులో ఆకతాయిలు ఆర్టీసీ డ్రైవర్ పై దాడి

**శ్రీకాళహస్తి ప్రజాప్రశ్న :** శ్రీకాళహస్తికి ఆర్టీసీ డిపోకు చెందిన పిచ్చాటూరు రోడ్ సర్వీస్ తిరిగే వంటి బస్సు డ్రైవర్ పై కొంతమంది ఆకతాయిలు మద్యం మత్తులో దాడి చేశారు. విధి నిర్వహణలో ఉన్న డ్రైవ ర్ పై కర్రతో దాడి చేయడం మొన్న నెల్లూరు జిల్లా కావలి నందు జరిగిన ఘటనే మరవక ముందే ఆదివారం పిచ్చాటూరు రూట్ సర్వీస్ నందు తిరుగుతున్న డ్రైవర్ని దింపి మరీ డ్రైవర్ మీద కర్రలతో దాడి చేసి డ్రైవర్లను గాయపరిచారు. గాయపరిచిన వాళ్ళు ఎవరని అడగ్గా తిమ్మస ముద్రం గ్రామం వాళ్లు మద్యం మత్తులో వినోద్ వ్యక్తి డ్రైవర్ ని గాయపరిచారు.

## బొజ్జల సుధీర్ రెడ్డిపై అక్రమ కేసులకు ఖండన




శ్రీకాళహస్తి ప్రతినిధి (ప్రశ్న న్యూస్) : తెలుగుదేశం పార్టీ శ్రీకాళహస్తి నియోజకవర్గ ఇంచార్జ్ బొజ్జల సుధీర్ రెడ్డిపైన, తెలుగుదేశం పార్టీ నాయకులు పైన, అక్రమ కేసులు బనయించడంపై తెలుగుదేశం పార్టీ నాయకులు ఖండించారు. ఈకార్యక్రమంలో తెలుగు యువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రవి నాయుడు, తిరుపతి పార్లమెంట్ తెలుగు యువత అధ్యక్షులు అక్షింతల కృష్ణ యాదవ్. ఈ కార్యక్రమంలో రాష్ట్ర తెలుగు యువత నాయకులు మధుబాబు, బి. రాజ్ కుమార్ నాయుడు, తిరుపతి పార్లమెంట్ తెలుగు యువత కార్యనిర్వహణ కార్యదర్శి కె. చరణ్, శ్రీకాళహస్తి మండల తెలుగు యువత అధ్యక్షులు, తెలుగు యువత నాయకులు వి. శ్రీకాంత్, ఎం. నాగరాజు రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## జగన్ పాలన...ప్రజలకు శాపం

(మొదటిపేజీ తరువాయి)

దళితులపై జరిగినన్ని దాడులు, దౌర్జన్యాలు, హత్యలు, హత్యాచారాలు ఎప్పుడు జరుగలేదు అని ఆయన అన్నారు.నాలుగున్నరేళ్లలో దళితులుపై 6 వేలకు పైగా దాడులు జరిగాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.మొన్న కంచికచర్ల దళిత యువకుడు శ్యాం కుమార్ పై దాడి చేసి మూత్రం తాగమనడం ఈ ప్రభుత్వం రాక్షస పాలనకే సాధ్యం.గతంలో సుధాకర్ డాక్టర్ గారిని పిచ్చి వాడిని చేసి వారి చావుకు కారణమైనది. **MLC** అనంత బాబు డ్రైవర్ ని చంపేసి వాళ్ళ ఇంటికే డోర్ డెలివర్ చేసారు. వారంతా బయట స్వేచ్ఛ గా తిరుగుతున్నారు. ఈ ప్రభుత్వ పాలనలో దళితులపై హత్యలు మానబంఘాలు అధికంగా జరుగుతున్నాయి. ఈ ప్రభుత్వ పాలనలో ఒక సామాజిక వర్గం దళితులపై అధికంగా దాడులు చేస్తుంది. ఇన్ని దాడులు చేసి మరలా సామాజిక యాత్ర చేసే నైతిక హక్కు ఈ ప్రభుత్వానికి లేదు. ఇటువంటి రాక్షస పాలనకు తొందరలోనే చరమ గీతం పాడి చంద్రన్న పాలనకు స్వాగతం పలకాలని ప్రజలు కూడా ఎదురుచూస్తున్నారని ఆయన తెలిపారు.

# రసాయనాలతో తయారైన బాణాసంచా విక్రయిస్తే కఠిన చర్యలు

- ఎస్పీ శ్రీ పి.పరమేశ్వర రెడ్డి, ఐ.పి.యస్...
- జిల్లాలో అక్రమంగా టపాసుల తయారీ, సరఫరా, విక్రయాలు చేసే వారిపై ప్రత్యేక నిఘా ఏర్పాటు.
- రానున్న దీపావళి పండుగ నేపథ్యంలో నిబంధనలను అతిక్రమించి టపాసులు విక్రయించినా, నిల్వ ఉంచినా చట్ట ప్రకారం చర్యలు.
- జిల్లాలో లైసెన్సు కల్గిన వారు మాత్రమే ప్రభుత్వ నియమ నిబంధలనకు లోబడి బాణసంచా తయారీ లేదా విక్రయాలు చేయాలి.
- బాణసంచా వంటి పేలుడు పదార్థాలు ఇంట్లో నిల్వ ఉంచరాదు..బహిరంగ ప్రదేశాల్లో నిర్ణీత ప్రమాణాల మేరకు ప్రత్యేక దుకాణాలు ఏర్పాటు చేసుకొని విక్రయించుకోవాలి.
- షాపుల వద్ద నీరు, ఇసుక, తదితర అగ్నిమాపక సామాగ్రిని తప్పనిసరిగా సిద్ధంగా ఉంచుకోవాలి.



**నెల్లూరు ప్రతినిధి, ప్రజాప్రశ్న, :** ప్రభుత్వం వారు జారీ చేసిన నిబంధనలకు ఉల్లంఘన జరిగితే చట్ట ప్రకారం కఠిన చర్యలు తప్పువు అనీ జిల్లా ఎస్పీ శ్రీ పరమేశ్వర్ రెడ్డి ఐపీఎస్ హెచ్చరించారు. ఆదివారం తిరుపతి ఎస్పీ కార్యాలయం లో జరిగిన విలేకరుల సమావేశం లో ఎస్పీ మాట్లాడుతూ దీపావళి పండుగ సందర్భంగా గ్రీన్ క్రాకర్స్ ముసుగులో నిషేధిత రసాయనాలతో తయారైన బాణాసంచా బాక్సులపై లేబుళ్లను మార్చి విక్రయించినా, అక్రమంగా నిల్వ ఉంచినా, ప్రభుత్వ అనుమతి లేకుండా విక్రయించినా, రవాణా చేసినా చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. దీపావళి పండుగ నేపథ్యంలో నిబంధనలను అతిక్రమించి టపాసులు విక్రయించినా నిల్వ ఉంచినా చట్ట ప్రకారం చర్యలు తప్పవు. జిల్లాలో బాణసంచా తయారీ లేదా విక్రయాలు లైసెన్సు కల్గిన వారు ప్రభుత్వ నియమనిబంధలనకు లోబడి ఉండాలి. బాణసంచాలు పేలుడు పదార్థాలు ఇంట్లో నిల్వ ఉంచరాదు. బహిరంగ ప్రదేశాల్లో నిర్ణీత కొలతల మేరకు ప్రత్యేక దుకాణాలు ఏర్పాటు చేసుకోని విక్రయించాలి. షాపుల వద్ద మండే స్వభావం కల్గిన వస్తువులు ఉంచరాదు. నీరు, ఇసుక, తదితర అగ్నిమాపక సామాగ్రిని తప్పనిసరిగా సిద్ధంగా ఉంచుకోనీ. బాణసంచా దుకాణాలకు దూరంలో వాహనాలను నిలుపుకునేలా చూసుకోవాలనీ. అలా కాదని నిబంధనలకు ఉల్లంఘన జరిగితే చర్యలు తప్పకుండా తీసుకుంటామన్నారు. ప్రభుత్వ వైద్య ఆరోగ్య శాఖ వారు జారీ చేసిన ఉత్తర్వుల మేరకు దీపావళి సందర్భంగా బాణసంచా కొనుగోలుదారులు, అమ్మకం దారులు, ప్రజలు జాగ్రత్తలు పాటించాలి. టపాసులు విక్రయించే షాపుల మధ్య 10 అడుగుల దూరం ఖచ్చితంగా పాటించాలి. బాణసంచా కాల్చేవారు, దీపాలు వెలిగించే వారు తగిన జాగ్రత్తలను పాటిస్తూ కాలుష్య రహిత టఫాసులు మాత్రమే కాల్చాలన్నారు. జిల్లాలో తాత్కాలిక బాణసంచా విక్రయాలకు అనుమతులు పొందిన వారంతా నిర్ణీత ప్రాంతంలోనే విక్రయాలు జరపాలన్నారు, ప్రభుత్వ ఆదేశాలు ఉల్లంఘించి ఎవరైనా జనావాస స్థలాల్లో విక్రయాలు జరిపినా, అనుమతులు లేకుండా విక్రయాలు జరిపే వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకుంటాము. ప్రజల ఆరోగ్యంతో చెలగాటమాడాలని చూసే వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరిస్తున్నామని పత్రికా ముఖంగా జిల్లా ఎస్పీ తెలిపారు

ప్రజాప్రశ్న సోమవారం 6 నవంబర్ 2023

# దళితులుపై ... హింసకాండలు ఆపాలి



- మహాజన సైన్యం జాతీయ వ్యవస్థాపక అధ్యక్షుడు చేవూరు సురేంద్ర
- అధికార వైఎస్సార్సీపీ పాలనలో.. దళిత,గిరిజనులపై అరాచకాలుహత్యలు ఆపాలి
- జగన్ రెడ్డి పాలనలో దళితుల భద్రత ప్రశ్నార్ధకం మారిన వైనం

**గూడూరు ప్రతినిధి (ప్రశ్న న్యూస్)** వైసీపీ ప్రభుత్వానికి దళితులు బుద్ధిచెప్పాలని, అసమయం ఎంతో దూరంలో లేదని రానున్న ఎన్నికలు సమయమే ఆసన్నమైందని మహాజన సైన్యం జాతీయ వ్యవస్థాపక అధ్యక్షుడు చేవూరు సురేంద్ర దళితులపై హత్యాయత్నాలు దళితులను చులకనగా చేసిన ప్రభుత్వం బుద్ధి చెప్పాలన్నారు.రాష్ట్రం లో దళితులపై జరుగుతున్న దాడులకు నిరసనగా మాజీ శాసనసభ్యులు పాశిం సునీల్ కుమార్ సూచనల మేరకు గూడూరు పట్టణం లో డా.బి.ఆర్.అంబేద్కర్ విగ్రహం నకు పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు ,ప్రభుత్వ తీరుపై నిరసనగా టీడీపీ,ప్రజా సంఘాలు దళితుల పై జరుగుతున్న దమనకాండ ను ఖండిచారు.మహాజన సైన్యం జాతీయ వ్యవస్థాపక అధ్యక్షుడు చేవూరు సురేంద్ర మాట్లాడుతూరాష్ట్రంలో ఎప్పుడూ లేని విధంగా దళితులు,గిరిజనులపై అరాచకాలు పెరిగిపోయాయి.దళితుణ్ని చంపి డోర్ డెలివరీ చేయడం, మాస్కు అడిగిన కారణంగా వైద్యుడ్ని మానసికంగా క్షోభపెట్టి ప్రాణాలు వదిలేలా చేయడం, అధికార పార్టీ నాయకుల ఇసుక అక్రమాలను ప్రశ్నించినందుకు దళిత యువకుడికి..పోలీస్ స్టేషన్‌లోనే శిరోముండనం చేయడం, మాస్కు పెట్టుకోలేదని మరో దళిత యువకుణ్ని లాఠీలతో చితకబాది చావుకు కారణం కావడం వంటి అసాధారణ దౌర్జన్యాలు ఎస్సీ, ఎస్టీలపై జరుగుతున్నా దాడులకు ఉదాహరణలు మాత్రమే. ముఖ్యమంత్రి మాత్రం వాటి ఊసే ఎత్తకుండా.. దళిత దీనజనోద్ధారకునిలా పదే పదే 'నా ఎస్సీ, నా ఎస్టీ' అనే మంత్రాన్ని జపిస్తున్నారు. నాలుగు సంవత్సరాల వైసీపీ పాలనలో ఎస్సీ, ఎస్టీ అభివృద్ధికి ప్రత్యేకంగా చేసిందేమీ లేకున్నా గొప్పలు మాత్రం చెబుతున్నారు.2024 లో చంద్రబాబు ను సీఎం గా, పాశిం సునీల్ కుమార్ గారు ఎమ్మెల్యేగా గెలిపించుకుంటే దళితులకు భవిష్యత్ ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు ప్రజా సంఘాలు స్థానికులు పాల్గొన్నారు.

# 2024లో టీడీపీ గెలుపే లక్ష్యం



**నెల్లూరు ప్రతినిధి (ప్రశ్న న్యూస్) :** రానున్న 2024 ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా టీడీపీ శ్రేణులు సైనికుల్లా పని చేయాలని మాజీ మంత్రి పొంగూరు నారాయణ పిలుపునిచ్చారు. ఆదివారం నెల్లూరులోని గోమతినగర్ నారాయణ క్యాంపు కార్యాలయంలో నగర నియోజకవర్గ పరిధిలోని 28 డివిజన్ల టీడీపీ నాయకుల కీలక సమీక్ష సమావేశం జరిగింది. ఈ సందర్భంగా మాజీ మంత్రి నారాయణ మాట్లాడుతూ డివిజన్ల వారీగా ఓటర్ల జాబితాపై ప్రత్యేక దృష్టిసారించాలన్నారు. అర్హులైనవారందరి ఓటు జాబితాలో చేర్చేందుకు టీడీపీ శ్రేణులు క్షేత్రస్థాయిలో సర్వే చేపట్టాలని సూచించారు. ప్రజారంజక టీడీపీ మ్యానిఫెస్టోని ప్రజల్లోకి తీసుకెళ్లి అవగాహన కల్పించాలని, నిత్యం ప్రజల మధ్యనే ఉండాలని దిశానిర్దేశం చేశారు. ఎన్నికలు ఎప్పుడు వచ్చినా గెలుపే లక్ష్యంగా అడుగులు వేయాలని తెలియజేశారు. అంకుఠిత దీక్షతో కష్టపడిన ప్రతి టీడీపీ కార్యకర్తకు తగిన ప్రాధాన్యత ఇస్తామని చెప్పారు. వైసీపీ వైఫల్యాలను ప్రజలకు వివరించి... టీడీపీ చేపట్టనున్న అభివృద్ధిపై ప్రజలతో చర్చించాలని తెలిపారు. అనంతరం టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డితో కలసి డివిజన్ టీడీపీ శ్రేణులతో పలు అంశాలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ టీడీపీ పరిశీలకులు షేక్ కరిముల్లా, నగర అధ్యక్షులు మామిడాల మధు, మున్సిపల్ మాజీ ఛైర్మెన్ అనురాధ, మాజీ జెడ్పీటీసీ ముప్పాళ్ల విజేతరెడ్డి, 28 డివిజన్ల టీడీపీ ముఖ్యనేతలు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# టపాసుల దుకాణాలకు స్టేడియంను ఇవ్వొద్దు

- వాకర్స్ అసోసియేషన్ గౌరవాధ్యక్షుడు కడివేటి చంద్రశేఖర్

**గూడూరు ప్రతినిధి ( ప్రశ్న న్యూస్) :** దీపావళి సందర్భంగా టపాసుల విక్రయాలకు సంబంధించి దుకాణాల ఏర్పాటుకు గూడూరు పట్టణంలోని అల్లూరి ఆదిశేషారెడ్డి ప్రభుత్వ స్టేడియాన్ని దుకాణదారులకు ఇవ్వద్దని వాకర్స్ అసోసియేషన్ గౌరవాధ్యక్షుడు కడివేటి చంద్రశేఖర్ అధికారులను కోరారు. ఈ మేరకు ఆదివారం ఉదయం స్టేడియం నందు వాకర్స్ అసోసియేషన్ సభ్యులతో కలిసి నిరసన వ్యక్తం చేశారు. స్టేడియంను టపాసుల దుకాణాలకు ఇస్తే నిత్యం స్టేడియంలో వాకర్స్ కు, క్రీడాకారులకు, ఇబ్బందిగా ఉంటుందన్నారు. అంతేకాకుండా టపాసుల దుకాణాల ఏర్పాటుతో స్టేడియం అస్తవ్యస్తంగా తయారవుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ స్టేడియంలో కాకుండా వేరొక చోట టపాసుల దుకాణాలను ఏర్పాటు చేసుకునేలా అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రస్తుతం వర్షాలు కురుస్తున్నందువల్ల స్టేడియం బురద మయంగా, రుచురొచ్చుగా మారిందని ఈ క్రమంలో స్టేడియం నందు టపాసుల దుకాణాలు ఏర్పాటు చేస్తే స్టేడియం అస్తవ్యస్తంగా మారుతుందన్నారు. ఉన్నతాధికారులు స్టేడియం విషయంలో



వాకర్స్ అసోసియేషన్, క్రీడాకారులు, గూడూరు పట్టణ ప్రజల విజ్ఞప్తిని పరిశీలించాలని కోరుతున్నాం. ఈ కార్యక్రమంలో ఈతముక్కల వెంకట రామయ్య, శినయ్య, పెటేటి గిరి, మల్లవరపు నాగేశ్వరరావు, చంద్రయ్య, తదితరులు పాల్గొన్నారు.

# వాకాని కృష్ణ ప్రసాద్‌కు ఘన సత్కారం



**వాకాడు ప్రజాప్రశ్న న్యూస్ :** వాకాడు మండలం,బాలిరెడ్డిపాలెం గ్రామంలోని శ్రీ పట్టాభిరామాలయంలో శ్రీరామసేన ఆధ్వర్యంలో శ్రీ పట్టాభిరామాలయం ఆస్థాన ఆగమ సలహాదారులు,శతాధిక ప్రతిష్టాపనాచార్యులు,ప్రజా వైద్యులు,జ్యోతిష్య ప్రముఖ్ పురస్కార గ్రహీతలు శ్రీమాన్ వాకాని కృష్ణ ప్రసాద్,శ్రీమతి లక్ష్మీ కుమారి దంపతులకు వాకాడు సొసైటీ చైర్మన్ కొడవలూరు దామోదర్ రెడ్డి,శ్రీరామసేన అధ్యక్షుడు కొడవలూరు హరీష్ రెడ్డి చేతుల మీదుగా దుశ్శాలువలు, పూలమాలలతో ఘన సత్కారం జరిగింది.ఈ సందర్భంగా కొడవలూరు దామోదర్ రెడ్డి మాట్లాడుతూ ఆలయ వాస్తు,ఆగమ సలహాలు , వైదిక జ్యోతిష్యం విషయాలపైనే కాకుండా, ప్రజా వైద్యునిగా కూడా ఎంతో గొప్ప పేరు ప్రఖ్యాతులు గాంచిన వాకాని కృష్ణ ప్రసాద్ దంపతులకు సత్కారం చేయడం తమకు అదృష్టమన్నారు. కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన శ్రీరామసేన యువకులను అభినందిస్తున్నానన్నారు. కార్యక్రమంలో దీవి వంశీ ప్రియ,మల్లాపు కస్తూరి,శ్రీనివాసులు రెడ్డి,పామంజి శేఖర్, తుమ్మా కిషోర్,అలిమిలి వినయ్,డాక్టర్ దీవి మురళీకృష్ణ,సుబ్రహ్మణ్యసా మి,చలపతి స్వామి,సాయిబాబు స్వామి,తిరుపతి జిల్లా అర్చక సలహా మండలి సభ్యులు దీవి అనంతబాబు,హరీష్,వినూత్న,యోధ్య,సుహాస్ తదితరులు పాల్గొన్నారు.

# బీసీలకు ప్రాధాన్యత కల్పించిన పార్టీలకే మా ఓట్లు

## బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు నాగరాజ్ గౌడ్..!

**శ్రీకాళహస్తి ప్రజాప్రశ్న న్యూస్ :** బీసీ సంక్షేమ సంఘం జిల్లా స్థాయి సమావేశం శ్రీకాళహస్తి పట్టణంలోని ఓ ప్రైవేటు హోటల్‌లో నిర్వహించారు. ఈ సమావేశానికి జిల్లా అధ్యక్షులు నాగరాజుగౌడ్ ముఖ్యఅతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా నాగరాజుగౌడ్ మరియు జగదీష్ మాట్లాడుతూ రాష్ట్రంలో బీసీల అభివృద్ధికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఆయన ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. రాష్ట్రంలో రాజకీయంగా ఆర్థికంగా బీసీలు వెనుకబడి ఉన్నారని, పార్టీలు బీసీలను ఒక ఓటు బ్యాంకుగా చూస్తున్నారే తప్ప బీజీలకు రాజ్యాధికారం కల్పించే దిశగా చర్యలు చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు.ఇటీవల పార్లమెంట్‌లో ఆమోదించిన మహిళా రిజర్వేషన్ బిల్లులో 33 శాతం మహిళా వాటా కల్పించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. అదేవిధంగా రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి బీసీ కులగనాను ఏర్పాటు చేయడం హర్షదాయమని అన్నారు. రాబోయే ఎన్నికలలో బీసీలకు పెద్దపీట వేయాలని అటువంటి పార్టీలకు మద్దతు తెలపాలని ఈ సందర్భంగా ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో గురు సాయి, సోమశేఖర్ ఆచారి, మధుసూదన్ రావు,కిరణ్ కుమార్గౌడ్,బాల, శేఖర్ దితరులు పాల్గొన్నారు.



ప్రజాప్రశ్న సోమవారం 6 నవంబర్ 2023



## అభివృద్ధి దాతలకు ఘన సన్మానం

▶▶ భట్ల కనుపూరు పంచాయతీ అభివృద్ధి దాత లు

**గున్నం రెడ్డి మధుసూదన్ రెడ్డి దంపతులకు ఘనంగా సన్మానం**

**ఓజిలి ప్రతినిధి( ప్రశ్న న్యూస్ ) :** తిరుపతి జిల్లా ఓజిలి మండలం భట్ల కనుపూరు గ్రామంలో ఆదివారం గ్రామ దేవత శ్రీశ్రీశ్రీ గంగమ్మ గ్రామ పొంగళ్లు కార్యక్రమంలోభాగంగా గ్రామ పెద్దలు, భట్ల కనుపూరు పంచాయితీ అభివృద్ధి దాతలు అయినటువంటి గున్నం సేవ ట్రస్ట్ అధినేత గున్నం రెడ్డి మధుసూదన్ రెడ్డి దంపతులను గ్రామస్తులు ఆలయ ప్రాంగణంలో గజమాలతో ఘనంగా సన్మానించి సత్కరించారు. భట్ల కనుపూరు పంచాయితీ అభివృద్ధికి అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తున్న గున్నం రెడ్డి మధుసూదన్ రెడ్డి దంపతులకు గ్రామస్తులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## వైఎస్ఆర్సిపి నేత గృహప్రవేశానికి హాజరైన ఎమ్మెల్యే కిలివేటి



**ఓజిలి ప్రతినిధి ( ప్రశ్న న్యూస్) :** ఓజిలి మండలంలోని వెంకటరెడ్డి పాలెం గ్రామంలోని వైఎస్సార్సీపీ నేత వేముల సుందరయ్య గృహప్రవేశ సందర్భంగా వారి ఇంటికి వెళ్లి శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో సులూరుపేట ఎమ్మెల్యే సంజీవయ్య తో పాటు ఎంఅర్ఓ శివ రామ సుబ్బయ్య, మండల అధ్యక్షులు మండల అధ్యక్షుడు పాదర్తి హరినాద్ రెడ్డి, వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు దేశి రెడ్డి మధుసూధన్ రెడ్డి,ఉచ్చురు హరినాథ్ రెడ్డి, కో ఆప్షన్ సభ్యులు షేక్ ఖాదర్ బాషా, ముమ్మడి సుబ్బారావు యాదవ్, సంతోష్ కుమార్ రెడ్డి, కొండవల్లి పాడు సర్పంచ్ ప్రభాకర్ రాజు, తిరుపాలయ్య తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందజేసిన ఎమ్మెల్సీ



**గూడూరు ప్రతినిధి (ప్రశ్న న్యూస్) :** ఇంటర్ మీడియట్ చదువుతున్న గూడూరు కు చెందిన గిరిధర్ సాయికుమార్ కుమారుడు శశాంక్ ఇటీవల రోడ్డు ప్రమాదం లో తీవ్రంగా గాయపడి ఆసుపత్రి లో చేరాడు. తల్లి దండ్రులు అత్యంత వ్యయ ప్రయాసలతో 2 నెలల పాటు అపోలో మరియు నారాయణ హాస్పిటల్స్ లో చికిత్స అందించారు. కానీ దురదృష్టవశాత్తు శశాంక్ చికిత్సతీసుకుంటూమరణించడంతో వారి తల్లిదండ్రులు దిక్కులేని వారయ్యారు. దీంతో శశాంక్ చికిత్స నిమిత్తం వారు వెచ్చించిన ఖర్చు లో కొంత భాగం అయినా సహాయం చేయాలన్న ఆలోచనతో తూర్పు రాయలసీమ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి సీఎం రిలీఫ్ ఫండ్ కు దరఖాస్తు చేసారు .రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి గారు సీఎం రిలీఫ్ ఫండ్ నుంచి 4 లక్షల 50 వేల రూపాయల చెక్కును గిరిధర్ సాయికుమార్ పేరుతో విడుదల చేయడం జరిగింది.ఆ చెక్కును ఆదివారం ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి నెల్లూరులోని తన కార్యాలయంలో శశాంక్ తండ్రి గిరిధర్ సాయికుమార్ కు అందజేశారు. దీంతో ఎమ్మెల్సీ చంద్రశేఖర్ రెడ్డికి తండ్రి గిరిధర్ సాయికుమార్ కృతజ్ఞతలు తెలియజేశారు.

# ఎలక్షన్ కలెక్షన్ తప్ప కరువు తీవ్రత పట్టని సీఎం



▶▶ మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి

▶▶ వర్షాభావంతో సుమారు 30 లక్షల ఎకరాల్లో పంట సాగు నిలిచిపోయింది.

▶▶ రూ.20 వేల కోట్ల విలువైన దిగుబడి ఆగిపోయింది

▶▶ ప్రభుత్వం వెంటనే రైతులను ఆదుకోవాలి

**నెల్లూరు ప్రతినిధి (ప్రశ్న న్యూస్ ) :** వర్షాభావంతో సుమారు 30 లక్షల ఎకరాల్లో పంట సాగు నిలిచిపోయిందని రూ.20 వేల కోట్ల విలువైన దిగుబడి ఆగిపోయిందని ప్రభుత్వం వెంటనే రైతులను ఆదుకోవాలని మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ప్రభుత్వానికి డిమాండ్ చేశారు.60 శాతం లోటు వర్షపాతంతో రాష్ట్రంలో రైతుల పరిస్థితులు ఇంత దారుణంగా ఉంటే వ్యవసాయ, ఇరిగేషన్ మంత్రులేమైపోయారు అని ఆయన ప్రశ్నించారు. కరువుపై కనీసం కేబినెట్ సమావేశంలో సమీక్షించలేనంత ఘనకార్యాలు మీరేం వెలగబెడుతున్నారు అని ఆయన ప్రశ్నించారు.రైతులు, ప్రజలు, వారి కష్టాలు పట్టని సీఎం జగన్ రెడ్డి ఆర్నెళ్లలో ఇంటికి పరిమితవడం ఖాయం అని ఆయన అన్నారు.ఇప్పటికైనా నిద్ర మేల్కొని అన్ని మండలాలను కరువు ప్రభావిత ప్రాంతాలుగా ప్రకటించడంతో పాటు రైతులను ఆదుకునే ప్రయత్నాలు చేపట్టాలని ఆయన కోరారు.మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్దన్ రెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం బనగానపల్లి నియోజకవర్గంలోని కరువు ప్రభావిత ప్రాంతాలను పరిశీలించిన మాజీ మంత్రులు సోమిరెడ్డి, పత్తిపాటి పుల్లరావు, మాజీ ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, తెలుగు రైతు రాష్ట్ర అధ్యక్షుడు మర్రెడ్డి శ్రీనివాసులు రెడ్డి తదితరులుమాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో కరువు తాండవిస్తోంది.ఆహార ధాన్యాల ఉత్పత్తి ఘోరంగా పడిపోయింది.రైతులు కష్టాల ఊబిలో కూరుకుపోతున్నారు. సాగు, తాగునీటికి కొరత ఏర్పడింది పరిస్థితులు ఇంత దారుణంగా ఉంటే కీలక శాఖల మంత్రులేమో పత్తాలేరు.రైతులు ఇన్ని కష్టాల్లో ఉంటే వ్యవసాయ, ఇరిగేషన్ శాఖ మంత్రులు ఏమైపోయారో తెలియడం లేదు.కేబినెట్ సమావేశం నిర్వహిస్తే కరువు గురించి ఎలాంటి చర్చ చేపట్టకపోవడం దురదృష్టకరం .మంత్రులకే కాదు, సీఎం జగన్ రెడ్డికి కూడా రైతులు, ప్రజల కష్టాలపై శ్రద్ధ లేకుండా పోయింది.కరువు మండలాలతో తమకేం సంబంధమని వ్యవసాయ శాఖ మంత్రి కాకాణి సెలవిచ్చాడు. ఇంకెవరికి సంబంధమో రాష్ట్రంలో కరువు వస్తే మంత్రి పట్టించుకోకుండా, వ్యవసాయ శాఖ కార్యాలయంలోని సిబ్బంది బాధ్యత వహిస్తారా .2018లో కరువు పరిస్థితులు నెలకొంటే ఆగస్టులోనే 383 మండలాలు ప్రభావితమవుతున్నాయని ఉత్తర్వులు జారీ చేశాం.ఎన్డీఆర్ఎఫ్ నిబంధనల ప్రకారం అక్టోబర్ 30వ తేదీ లోపు కరువు మండలాలను ప్రకటించాలి. కానీ 31 వరకు మనోళ్లకు తీరిక లేదు .470 మండలాలుంటే, 103 మండలాలే కరువు ప్రభావితమైనవిగా ప్రకటించారు. అసలు ఈ రాష్ట్రంలో జరుగుతోంది.రాష్ట్ర వ్యాప్తంగా 60 శాతం వర్షపాతం లోటు ఉంది. పరిస్థితులు రోజురోజుకు దారుణంగా మారుతుంటే ప్రభుత్వం ఉదాసీనంగా ఉండటం సరికాదు .మా ప్రభుత్వ హయాంలో రాయలసీమ ప్రాంతంలో రైతులు రెయిన్ గన్స్ ఇచ్చి పండ్ల తోటలు కాపాడాం. 80 శాతం సబ్సిడీతో ట్యాంకర్లతో నీటిని తరలించుకునే అవకాశం కల్పించాం.ఈ రోజు మంత్రులతో పాటు అధికారులు ఎవరూ ఈ ప్రాంతంలో పర్యటించిన పాపాన పోవడం లేదు బనగానపల్లిలో దద్దనాల చెరువుకు రూ.23 కోట్లు ఖర్చుతో ఎత్తిపోతల ద్వారా ఎస్ఆర్బీసీ నుంచి నీటిని తరలించే ప్రాజెక్టును అప్పటి సీఎం చంద్రబాబు నాయుడిని ఒప్పించి బీసీ జనార్ధన్ రెడ్డి తీసుకొచ్చారు .దద్దనాల చెరువుకు నీటిని తరలిస్తే భూగర్భ జలాలు పెరగడం, మనుషుల తాగు, సాగు నీటి అవసరాలు తీరడంతో పాటు పశువులకు కూడా ఇబ్బంది లేకుండా ఉంటుంది.వైసీపీ ప్రభుత్వంలో ఆ చెరువును పూర్తిగా నిర్లక్ష్యం చేసి ఎండబెట్టేశారు.రైతులు, రైతుబిడ్డలన్నా, మనుషులన్నా, పశువులన్నా వైసీపీ ప్రభుత్వానికి, జగన్ రెడ్డికి అంత నిర్లక్ష్యమెందుకో ప్రజల ఓట్లతో అధికారం చేపట్టిన పాలకులకు అంత అహకారం, కండఖావరం తగదునాలుగున్నరేళ్లలో కీలకమైన వ్యవసాయ శాఖను పూర్తి మూతవేసేయడం దురదృష్టకరం అని ఆయన అన్నారు.పల్నాడు, ప్రకాశం, నంద్యాల జిల్లాల్లో రెండు రోజులుగా కరువుతో దెబ్బతిన్న పంటలను మా బృందం పరిశీలిస్తోందని ఆయన తెలిపారు.మిర్చి పంటకు ఎకరాకు రూ.1.50 లక్షలు పెట్టుబడి పెడుతున్నారు. నీళ్లు చాలక తోటలు నిలువునా ఎండిపోతున్నాయని ఆయన అన్నారు.టీడీపీ ప్రభుత్వం తరహాలో 80 సబ్సిడీపై ట్రాక్టర్లతో నీటిని తోలుకునే అవకాశం కల్పించే వారు ఇప్పుడు లేకుండాపోయారు. రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు అని అన్నారు.నీళ్లు లేక సుమారు 24 లక్షల ఎకరాల్లో వరి పంటకు విరామం ప్రకటించేశారు. 6 లక్షల ఎకరాల్లో తోటల సేద్యం నిలిచిపోయింది..మొత్తంగా రూ.20 వేల కోట్ల విలువైన దిగుబడులు ఆగిపోయాయని ఆయన అన్నారు.

ఇంత భారీగా నష్టం జరుగుతుంటే కనీసం ఒక్క సమీక్ష నిర్వహించే తీరిక లేకుండా పోయిందా అని ఆయన అన్నారు.రైతులు నిలువునా నష్టపోతుంటే కేంద్రాన్ని అడిగి నిధులు తెచ్చే దమ్ము లేకుండా పోయిందని ఆయన ధ్వజమెత్తారు.2018లో కరువు తీవ్రతను కేంద్రం దష్టికి తీసుకెళ్లి సుమారు రూ.1800 కోట్లు రాష్ట్రానికి మంజూరు చేయాలని కోరారు.కడప జిల్లాలో రూ.100 కోట్లకు పైగా రైతులకు ముందస్తుగా బీమా పరిహారం చెల్లించాం అని అన్నారు.తిత్లీ తుఫాను సంభవించిన సమయంలో సీఎంతో పాటు మంత్రులందరం వారం రోజుల పాటు ప్రభావిత ప్రాంతాల్లోనే ఉన్నాం..సాధారణ పరిస్థితులు నెలకొన్నాకే శ్రీకాకుళం నుంచి తిరుగుముఖం పట్టాం అని ఆయన అన్నారు.బాధితులను ఆదుకునేందుకు యుద్ధప్రాతిపదికన చర్యలు తీసుకోవడంతో పాటు రైతులకు నష్టపరిహారాన్ని ఎన్డీఆర్ఎఫ్ ప్రమాణాలకు మించి అందజేశాం అన్నారు. ఏపీలో ప్రస్తుతం ప్రభుత్వం చచ్చింది. చట్టాలు జగన్ రెడ్డి కాళ్ల కింద నలిగిపోతున్నాయి. వ్యవసాయ, ఇరిగేషన్ శాఖలు మూతపడ్డాయి అని ఆయన అన్నారు.

మా ప్రభుత్వ హయాంలో ఇరిగేషన్ శాఖ పరిధిలో రూ.63 వేల కోట్లు ఖర్చుపెట్టాం అన్నారు.ప్రస్తుత స్టాండర్డ్ షెడ్యూల్ ధరలు(ఎస్ఎస్ఆర్) ప్రకారం వైసీపీ ప్రభుత్వం ఐదేళ్లలో రూ.90 కోట్లు ఖర్చుపెట్టాలి..కానీ సుమారు రూ.20 వేల కోట్లు మాత్రమే ఖర్చుపెట్టారు అని అన్నారు.ప్రధాన ప్రాజెక్టులన్నింటినీ మూలనపెట్టేశారు. పోలవరం, వెలుగొండతో పాటు అనేక భారీ, మధ్యతరహా, చిన్న ప్రాజెక్టులను కూడా మధ్యలోనే ఆపేశారు అని ఆయన అన్నారు.వచ్చే ఎన్నికల కోసం కలెక్షన్ తప్ప రాష్ట్రం, ప్రజలు, రైతులు సీఎం జగన్ రెడ్డికి పట్టడం లేదు అని ధ్వజమెత్తారు. ఇప్పటికైనా మేలుకుని రాష్ట్రంలోని 470 మండలాలను కరువు ప్రభావిత ప్రాంతాలుగా ప్రకటించాలని ఆయన డిమాండ్ చేశారు.పత్తికి ఎకరాకు రూ.50 వేలు, మిరపకు రూ.50 వేలు, పొగాకుకు రూ.30 వేలు పరిహారం చెల్లించాలి, మొక్కజొన్న రైతులను కూడా ఆదుకోవాలని డిమాండ్ చేశారు.80 శాతం సబ్సిడీపై ట్యాంకర్లతో నీటిని తరలించి తోటలను కాపాడుకునే అవకాశం రైతులకు కల్పించాలని కోరారు.

ప్రజాప్రశ్న
సోమవారం 6 నవంబర్ 2023

# మంత్రి కాకాణికి ఘన స్వాగతం

- ఘన స్వాగతం పలికిన నందివాయి ప్రజలు నాయకులు
- శ్రీ మాతా పరమేశ్వరి అమ్మవారి ఆలయ నిర్మాణానికి భూమి పూజ చేసిన మంత్రి కాకాణి



**నెల్లూరు ప్రతినిధి ( ప్రశ్న న్యూస్) :** గ్రామాల్లో పేదలకు అవసరమైన మౌలిక వసతుల కల్పనకు పెద్దపీట వేస్తూ అభివృద్ధి కార్యక్రమాలను పూర్తి చేస్తున్నట్లు రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్ మరియు ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి పేర్కొన్నారు.
సర్వేపల్లి నియోజకవర్గం, పొదలకూరు మండలం, నందివాయి గ్రామంలో శ్రీ మాతా పరమేశ్వరి అమ్మవారి ఆలయ నిర్మాణానికి భూమి పూజ చేసిన రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి చేశారు. జగనన్న శాశ్వత భూహక్కు.. భూ రక్ష పథకం ద్వారా గ్రామస్తులకు ఆస్తి యాజమాన్య ధ్రువీకరణ పత్రాలను అందజేసిన రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్ ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి డాకాకాణి గోవర్ధన్ రెడ్డి ఈ సందర్భంగా మంత్రి కాకాణి మీడియాతో మాట్లాడుతూ. నందివాయి గిరిజన కాలనీలో ఆలయాన్ని నిర్మించాలని గ్రామస్తులు తమ దృష్టికి తీసుకొచ్చారని, వెంటనే టీటీడీ శ్రీవాణి ట్రస్ట్ ఆధ్వర్యంలో 10 లక్షల రూపాయలు ఆలయ నిర్మాణానికి మంజూరు చేయించినట్లు చెప్పిన మూడు నెలల్లోగా ఈ ఆలయాన్ని పూర్తి చేసి, ఈ ప్రాంత ప్రజల చిరకాల కోరికను నెరవేర్చునున్నట్లు ఆలయాలు నిర్మించుకునేందుకు ఆర్థిక స్తోమత లేక ఇబ్బందులు పడుతున్న గిరిజన కాలనీలలో ప్రజలు కోరుకున్న ఆలయాలను నిర్మిస్తున్నట్లు వివరించిన మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి. సర్వేపల్లి నియోజకవర్గంలో 6 కోట్ల రూపాయల టీటీడీ నిధులతో 60 ఆలయాల నిర్మాణాలకు మంత్రి కాకాణి గోవర్ధన్. రెడ్డి శ్రీకారం చుట్టారు



నందివాయి గ్రామంలో ప్రతి ఒక్క రోడ్డును సిమెంటు రోడ్డుగా తీర్చిదిద్దామని, 29 లక్షల రూపాయలతో సిసి రోడ్లు, 20 లక్షల రూపాయలతో సైడ్ కాలువలు, 17 లక్షల రూపాయలతో తాగునీటి సౌకర్యం మొదలైన మౌలిక వసతులను సమకూర్చామన్నరు .
గతంలో ఏ ముఖ్యమంత్రి చేయని విధంగా అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను విజయవంతంగా అమలు చేస్తున్న ఘనత ముఖ్యమంత్రి శ్రీ వైయస్ జగన్ మోహన్ రెడ్డికే దక్కిందన్న ఆయన అన్నారు. గ్రామాల్లో ప్రజలు కోరుకున్న అభివృద్ధి పనులను పూర్తిచేస్తూ, సంక్షేమ ఫలాలను క్రమం తప్పకుండా అందిస్తున్నట్లు వివరించారు. మౌలిక వసతులతో పాటు గ్రామస్తులు కోరుకున్న ఆలయాలను టిటిడి సహకారంతో నిర్మిస్తున్నట్లు తెలియజేశారు. పేదవాడికి ఏం కావాలో తెలుసుకొని, వారికి అన్ని విధాల అండగా నిలవడమే తమ ప్రధాన లక్ష్యమన్న మంత్రి కాకాణి అన్నారు. ఈ కార్యక్రమంలో మండలస్థాయి అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, స్థానిక గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.



# అమృత్ కలశ యాత్ర నేతలను ఘనంగా సన్మానించిన కోలా ఆనంద్ కుమార్

- ఢిల్లీ కలశ యాత్రను విజయవంతం చేసిన శ్రీకాళహస్తి బీజేపీ నాయకులు

**శ్రీకాళహస్తి ప్రతినిధి (ప్రశ్న న్యూస్) :** భారతీయ జనతా పార్టీ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన నా మట్టి – నా దేశం కార్యక్రమాన్ని శ్రీకాళహస్తి నియోజకవర్గం నందు కోలా ఆనంద్ కుమార్ గారి నేతృత్వంలో ఘనంగా నిర్వహించి, తదుపరి ఢిల్లీ కలశల యాత్రను విజయవంతంగా పూర్తి చేసుకొని శ్రీకాళహస్తికి తిరిగి వచ్చిన బీజేపీ నేతలను 5వ తేదీ ఆదివారం రాష్ట్ర బీజేపీ సెక్రటరీ, నియోజకవర్గ పార్టీ కన్వీనర్ కోలా ఆనంద్ కుమార్ వారి స్వగృహం నందు ఢిల్లీ యాత్ర నేతలను ఘనంగా సన్మానించారు. దేవస్థాన శేషవస్త్రాలు, పూలమాలతో కోట వెంకటేష్, ఇమ్మిడిశెట్టి మోహన్, పల్లం చెంగల్రాయులు, కేతినేని బాలాజీ నాయుడు, తిరువిధుల రాజానరసింహులు, తోటి గోపిలను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా శ్రీకోలా ఆనంద్ కుమార్ మాట్లాడుతూ మేర మాటి – మేర దేశ్ కార్యక్రమాన్ని రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురంధేశ్వరి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్పెషల్ రైలులో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుంచి ప్రతి మండలం నుంచి పవిత్ర కలశలతో ఢిల్లీకి చేరుకున్నారు. అదేవిధంగా దేశ నలుమూలల నుంచి వచ్చిన కలశల మట్టితో అమృత్ ఉద్యానవన వాటికలో దేశం కోసం ప్రాణ త్యాగం చేసిన మహనీయుల స్మారక స్తూప నిర్మాణంలో దేశ ప్రధానమంత్రి నరేంద్రమోదీ గారి నేతృత్వంలో ఉపయోగించడం జరుగుతుందని ఈ సందర్భంగా కోలా ఆనంద్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సెక్రెటరీ, నియోజకవర్గ కన్వీనర్ కోలా ఆనంద్ కుమార్, కో–కన్వీనర్ మేళాగారం సుబ్రహ్మణ్యం రెడ్డి, పట్టణ అధ్యక్షులు గరికపాటి రమేష్ బాబు, ప్రధాన కార్యదర్శులు మద్దు వాసు యాదవ్,



కందాటి మునిరాజ, ఓబీసీమోర్ఛా పట్టణ అధ్యక్షులు కన్నా వెంకటేశ్వర్లు, సజ్జ హరి, సన్మాన గ్రహీతలు పాల్గొన్నారు.